10/8/18 సభావేదికపై ఆదివాసీ నాయకులు

# సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

## కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, ప్రొఫెసర్ డా.జ్యోతి

**మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్ టుడే:** సేవా కార్యక్రమాల్లో జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు ముందుండాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, ప్రొఫెసర్ డా. జ్యోతి పిలుపునిచ్చారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేకావర్ధిని డిగ్రీ కళాశాలలో సంబంధిత పథకంపై మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ఎన్ఎస్ఎస్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా అధికారి డా. ఉదారి చంద్రమోహన్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె 2018-19 సంవత్సరానికి ఏర్పాటు చేయాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. యువతకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా డా. జ్యోతికి ఇక్కడి అధికారులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం హరితహారంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాస్, రాజేందర్, దేవేందర్, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, రాజ్‌కుమార్, దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటుతున్న డా.జ్యోతి, అధ్యాపకులు

రావు పేర్కొన్నారు. గురువారం నస్పూర్ పురపాలిక పరిధి



కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న కేయూ ఆచార్యులు జ్యోతి

10/8/18

# మొక్కలు నాటి సంరక్షించాలి

**మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే:** నేడు నాటిన మొక్కలు భవిష్యత్తు రోజుల్లో వృక్షాలుగా మారి నిలువెత్తు సాక్ష్యాలుగా నిలబడతాయని కేయూ ఆచార్యులు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన హరితహారం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చక్రపాణి, ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ చంద్రమోహన్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ ఎ. చంద్రమోహన్, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలను నాటాలి

## తెరపై ఈనా

WE Cell

మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే:
వేంకటేశ్వర - గీత గోవిందం, ఏషియన్ శ్రీనివాస - శ
కల్యాణం, లక్ష్మి- ఝాన్సీ, మయూరి- సత్యమేవ జయతే(




మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రేమలత

16/8/18

# మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం

**మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే:** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహిళా సాధికారత, నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ళు అనే అంశాలపై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు స్వశక్తితో వివిధ రంగాలలో రాణించగలిగేలా తయారైనప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుందన్నారు. నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. ప్రేమలత మాట్లాడుతూ విపత్కర పరిస్థితులలో మహిళలు ధైర్యాన్ని కోల్పోకుండా వివేకంతో సమస్యలను ఎలా ఎదుర్కోవాలో సూచించారు. ప్రతి విద్యార్థిని ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్చన, మహిళ అధ్యాపకులు ఎం. కనకలక్ష్మి, కె. విజయ, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



EENADU : 24-8-2018

# మంచిర్యాల

అధికారులు, ప్రధాన పాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు.

## మొక్కల సంరక్షణలో విద్యార్థులదే ప్రధాన పాత్ర

**మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే:** హరితహారంలో మొక్కలను నాడటం, వాటిని సంరక్షించడంలో విద్యార్థులదే ప్రధాన పాత్ర అని జిల్లా అటవీ సంరక్షణ అధికారి రామలింగం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈనెల 25న జిల్లాకేంద్రంలో నిర్వహించే హరిత పాఠశాల - హరిత తెలంగాణలో భాగంగా విద్యార్థులతో భారీ ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని కళాశాలల విద్యార్థులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా యాజమాన్యాలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

EENADU - 26-8-2018

# చెట్లతోనే మానవాళికి మనుగడ

**దండేపల్లి, న్యూస్‌టుడే:** చెట్లతోనే మానవాళికి మనుగడ అని ప్రతి విద్యార్థి తనవంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని తాళ్లపేట అటవీక్షేత్రాధికారి దేవదాస్, ఎంపీపీ గోళ్ల మంజుల సూచించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు ఇంటివద్ద నాటుకునేందుకు మొక్కలు పంపిణి చేశారు. స్థానిక కస్తూర్బా విద్యాలయంతో పాటు పలు పాఠశాలల్లో ర్యాలీలు నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ రాజయ్య, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, ఉపక్షేత్రాధికారి విజయ పద్మారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు రంగప్ప, ఎస్‌ఓ మంజుల, ఈజీఎస్ ఏపీఓ శ్రీనివాస్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**దండేపల్లి గ్రామీణం:** దండేపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ముందుగా మొక్కలు నాటే ఆవశ్యకతపై వీధుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థికి రెండు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**హాజీపూర్ (మంచిర్యాల గ్రామీణం):** హరితహారం నాలుగో విడతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం హాజీపూర్ మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు హరిత పాఠశాల పేరుతో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, మొక్కలు నాటారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో తహసీల్దార్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌సీసీ, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. దొనబండ, కర్ణమామిడి, ముల్కల్ల, రాపల్లి, పెద్దంపేట, గడ్‌పూర్, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం మొక్కలను దత్తత తీసుకుని సంరక్షించే బాధ్యతలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపేట ప్రత్యేక అధికారిణి డా.సరిత, ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, గణపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బేతు రమాదేవి, మడావి సంధ్యారాణి, మాజీ సర్పంచి జాడి సత్యం, పంచాయతీ కార్యదర్శులు శ్రీపతిబాపు, సమ్మిరెడ్డి, మాధవ్, సత్యనారాయణ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దండేపల్లి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు, విద్యార్థులు



ముల్కల్ల పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

**మంచిర్యాల పట్టణం:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని పురపాలక సంఘం అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర అన్నారు. మంచిర్యాలలోని కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో శనివారం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మొక్కల పెంపకంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణతోపాటు ఇంటి వద్ద ఖాళీ స్థలాల్లో విద్యార్థులు మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్మెల్ కాన్వెంట్ పాఠశాల ప్రిన్సిపల్ రిన్సీ, సీబీఎస్ఈ ప్రిన్సిపల్ జ్యోతిష్, వైస్ ప్రిన్సిపల్ కృప, పీఈటీలు ఫ్రాన్సిస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలవిద్యావిభాగం: హరిత పాఠశాల - హరిత తెలంగాణలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పచ్చదనం పరుచుకుంది. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఆదర్శ కస్తూర్బా విద్యాలయాలు, వసతిగృహాల విద్యార్థులు పురవీధుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం విద్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటారు. స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు చెట్లకు రాఖీలు కట్టారు. ఎస్టీ పోస్ట్‌మెట్రిక్ బాలుర వసతిగృహంలో డీటీడీఓ నారాయణస్వామి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈఓ ఇంద్రాణిలు మొక్కలు నాటారు. ఆదర్శపాఠశాల, కస్తూర్బా విద్యాలయాల విద్యార్థులు రాజీవ్‌నగర్‌లో ర్యాలీలు తీసి తమ పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. కాలేజ్‌రోడ్డులో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల విద్యార్థులు భారీ ర్యాలీ తీశారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ చంద్రమోహన్‌గౌడ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



చెట్టుకు రాఖీలు కడుతున్న మంచిర్యాల జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

## ఊరు శ్రీరాంపూర్‌లో ర్యాలీ

సీతారాంపల్లి, న్యూస్‌టుడే: ఊరుశ్రీరాంపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హరితహారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పురపాలిక ప్రత్యేకాధికారి శ్యామలాదేవి, జడ్పీటీసీ సభ్యురాలు రాచకొండ ఆశాలత, మహిళా శిశుసంక్షేమ శాఖ సమన్వయకర్త అత్తి సరోజ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు హెల్త్ అండ్ హైజీన్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రామన్న, విద్యా కమిటీ ఛైర్మన్ రాములు, సభ్యుడు శేఖర్, మాజీ ఉపసర్పంచి తిప్పని తిరుపతి, నల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తి మొక్కలు నాటుతున్న పురపాలక సంఘం అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర



ఊరుశ్రీరాంపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు




మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

WECell

మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎడ్ల లలిత, అంగన్‌వాడీ సిబ్బంది పద్మ, విజయలక్ష్మి, సుశీల, వరలక్ష్మి, స్వరూప, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు అప్రమత్తతగా మెలగాలి

**మంచిర్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే :** ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు ఇతరుల పట్ల చాలా అప్రమత్తతతో మెలగాలని మంచిర్యాల ఎస్‌ఐ వెంకటేశ్వర్, ఏఎస్‌ఐ ఓబులమ్మలు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థినులకు షీ టీమ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులు పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ విషయంలో, ఆన్‌లైన్ చాటింగ్ విషయంలో ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని సూచించారు. కళాశాలలో, మార్కెట్ ప్రాంతాలలో ఎక్కడైనా మహిళలను, యువతులను, విద్యార్థినులను వేధిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎస్సై ఓబులమ్మ

7-9-18 EENADU

మంగళవారం 6 నవంబరు 2018




ఆయుర్వేద పరుగు కార్యక్రమంలో పాల్గొన్న జేసీ సురేందర్‌రావు తదితరులు

# ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులకు విముక్తి

**మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే:** ఆయుర్వేద చికిత్సతో దీర్ఘకాలిక వ్యాధులకు విముక్తి లభిస్తుందని జిల్లా సంయుక్త పాలనాధికారి సురేందర్‌రావు అన్నారు. సోమవారం మంచిర్యాలజిల్లా కేంద్రంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆయుర్వేద పరుగుకు హాజరయ్యారు. ప్రభుత్వ కళాశాల ఎన్‌సీసీ వలంటీర్లు, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు, వైద్యులతో కలిసి పురవీధుల గుండా ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆసుపత్రి ఆవరణలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ చికిత్స పురాతన కాలం నుంచి కొనసాగుతుందని గుర్తుచేశారు. శిబిరానికి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం ఆయా కళాశాలల్లో ఆయుర్వేదంపై నిర్వహించిన వ్యాసరచనలు, చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయూష్ విభాగం వైద్యుడు జగన్‌మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైద్యులు పద్మజ, ప్రశాంత్, నీరజ, సంజయ్‌కుమార్. ఫార్మాసిస్టులు పుష్పాంజలి కిరణ్, వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లిపించే ఆయుధంగా దీన్ని భావించాలి.

1/11/18. EENADU



మన ఎమ్మెల్యే

# తొలి శాసనసభ్యుడు.. విద్యాశాఖ మంత్రి

మంచిర్యాల నియోజకవర్గం తొలి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కోదాడి రాజమల్లు తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేశారు. 1952లో తొలిసారిగా నిర్వహించిన ఎన్నికల్లో లక్షెట్టిపేట నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ తరపున కోదాడి రాజమల్లు ఎమ్మెల్యేగా గెలిచారు.. ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంచిర్యాలలో డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. ఈ కళాశాల ఏర్పాటుతో తూర్పు జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్య అందింది.



కోదాటి రాజమల్లు

-న్యూస్‌టుడే, మంచిర్యాల పట్టణం

# ఇక అంతా 'కామన్'

## అన్ని యూనివర్సిటీల్లోనూ ఒకే రకమైన సిలబస్

హైదరాబాద్, వెలుగు:
రాష్ట్ర డిగ్రీ విద్యావిధానంలో కీలక మార్పులు జరిగాయి. అరు యూనివర్సిటీల్లో కామన్ సిలబస్ ప్రవేశపెట్టాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీంతోపాటు ఒక్కో యూనివర్సిటీలో ఒక్కో రకంగా ఉన్న క్రెడిట్ పాయింట్లు, గ్రేడింగ్‌లతోపాటు పరీక్షల విధానాన్ని కూడా కామన్ చేయనున్నారు. చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం(సీబీసీఎస్) విధానాన్ని పూర్తిగా అమలు చేయడంలో భాగంగా ఉన్నత విద్యామండలి ఈ నిర్ణయం తీసుకుంది. 2019-20 విద్యాసంవత్సరం నుంచే మార్పులు అమల్లోకి రానున్నాయి.

**యూజీసీ ఆదేశాలతో..**

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు యూనివర్సిటీల పరిధిలో సుమారు 1,151 డిగ్రీ కాలేజీలున్నాయి. వీటిలో ఏటా రెండున్నర లక్షల మంది చేరుతున్నారు. ఒక్కో యూనివర్సిటీ ఒక్కో సిలబస్‌ను తయారు చేసుకుని అమలు చేస్తోంది. క్రెడిట్స్, గ్రేడింగ్ విధానాలను కూడా వర్సిటీలు వేర్వేరుగా అమలు చేస్తున్నాయి. దీంతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులతోపాటు వివిధ ఉద్యోగాల సమయంలోనూ అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇవన్నీ కామన్ విధానంలోకి తీసుకురావాలని ఉన్నత విద్యామండలి గతంలో పలుమార్లు వర్సిటీ వీసీలతో చర్చలు జరిపినా, అమలు కాలేదు. ఈనేపథ్యంలో కామన్ సిలబస్ తీసుకురావాలని రాష్ట్రాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఆదేశాలిచ్చింది. దీంతో సీబీసీఎస్ విధానంలో భాగంగా అన్ని సబ్జెక్టుల నిపుణులతో కమిటీలు వేసి, కామన్ సిలబస్‌ను ప్రభుత్వం రూపొందించింది. యూజీసీ ఆదేశాల మేరకు రాష్ట్రం రూపొందించిన సిలబస్‌ను వర్సిటీలు 80 శాతం తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంది. మరో 20 శాతం సిలబస్‌ను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వర్సిటీ మార్చుకునే అవకాశముంది. అయితే అన్ని వర్సిటీల్లోనూ కామన్ సిలబస్ అమల్లోకి వస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

**క్రెడిట్స్ 150కి తగ్గింపు**

ప్రస్తుతం డిగ్రీ మూడేండ్ల కోర్సులకు 180 క్రెడిట్స్‌ను కొనసాగిస్తున్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం 120 క్రెడిట్స్‌నే పెట్టుకోవాలి. ఈ క్రమంలో ఉన్నత విద్యామండలి 2019-20 విద్యా సంవత్సరం నుంచి క్రెడిట్స్‌ను 180 నుంచి 150కి కుదించింది. భవిష్యత్‌లో మరిన్ని తగ్గించాలని భావిస్తోంది. ఒక్కో సెమిస్టర్ 90 రోజుల్లో పూర్తి కావాలని, 60 గంటల్లో సబ్జెక్ట్ సిలబస్ పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని వర్సిటీలకు సూచించింది. ఒక్కో సిలబస్‌కు 25 క్రెడిట్స్‌ను కేటాయించింది.



- క్రెడిట్స్, గ్రేడింగ్, ఎగ్జామ్ సిస్టమ్ మొత్తం ఒకే రకం
- రాష్ట్ర డిగ్రీ విద్యా విధానంలో కీలక మార్పులు
- థర్డ్ ఇయర్‌లోనూ లాంగ్వేజ్ సబ్జెక్ట్స్
- ఉన్నత విద్యామండలి నిర్ణయం
- 2019-20 నుంచే అమల్లోకి

**థర్డ్ ఇయర్‌లోనూ లాంగ్వేజీ సబ్జెక్ట్**

ఇప్పటి వరకూ డిగ్రీ సెకండియర్ వరకే లాంగ్వేజీ సబ్జెక్టులుండేవి. ఇక నుంచి డిగ్రీ ఫైనల్ ఇయర్‌లోనూ ఇంగ్లిష్ సబ్జెక్ట్‌ను ఉన్నత విద్యా మండలి తప్పనిసరి చేసింది. ఆప్షనల్ సబ్జెక్టుల్లో భాగంగా ఏదైనా మరో సబ్జెక్ట్‌ను ఎంచుకునే అవకాశం కల్పించింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబిక్, పార్సీ, మరాఠీ, ఇంగ్లిష్ సబ్జెక్టుల ఎక్స్‌పర్ట్స్‌తో సమావేశం నిర్వహించి, ఆయా సబ్జెక్టుల క్రెడిట్స్‌లోనూ మార్పులు చేసింది. 1, 2 సెమిస్టర్స్‌కు 4 క్రెడిట్స్, 3 నుంచి 6 సెమిస్టర్స్‌కు మూడు క్రెడిట్స్ చొప్పున కేటాయించనుంది. దీంతో లాంగ్వేజీ సబ్జెక్టుల క్రెడిట్స్ లో ఉన్న గందరగోళానికి తెరపడనుంది.

**కొత్త గ్రేడింగ్ విధానం ఇలా**

| గ్రేడ్ పాయింట్స్ | మార్కులు | గ్రేడ్ లెటర్ |
|---|---|---|
| 10 | 90 ఆపైన | ఏ + |
| 9 | 80 నుంచి 90లోపు | ఏ |
| 8 | 70 నుంచి 80లోపు | బీ + |
| 7 | 60 నుంచి 70లోపు | బీ |
| 6 | 55 నుంచి 60లోపు | సీ + |
| 5 | 50 నుంచి 55లోపు | సీ |
| 4 | 40 నుంచి 50లోపు | డీ |
| 0 | 40 లోపు | ఎఫ్ |

**కామన్ విధానం కోసమే**

రాష్ట్రంలో సిలబస్, క్రెడిట్స్, గ్రేడింగ్ విధానం అన్ని యూనివర్సిటీల్లో కామన్‌గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నం. ఇప్పటికే అన్ని సబ్జెక్టుల ఎక్స్‌పర్ట్స్‌తో సమావేశాలు నిర్వహించి, సిలబస్ రూపొందించాం. యూజీసీ సూచనలను పరిగణనలోకి తీసుకుని తయారుచేశాం.

- తుమ్మల పాపిరెడ్డి,
ఉన్నత విద్యా మండలి చైర్మన్

**కోర్సు ఉపయోగాలు వివరిస్తాం**

డిగ్రీలో ఏ కోర్సు చదివితే ఏం లాభం, భవిష్యత్‌లో ఏం చేయొచ్చు అనే అంశాలను కూడా పాఠ్యాంశంగా రూపొందిస్తున్నం. తప్పకుండా వీటిని విద్యార్థులకు వివరించాలి. ఈ విధానం వల్ల డిగ్రీ తర్వాత ఏయే జాబ్స్ లభిస్తాయో విద్యార్థులు తెలుస్తాయి. లాంగ్వేజీ సబ్జెక్టుల్లో క్రెడిట్స్ ఎలా అమలు చేయాలనే దానిపైనా నిర్ణయం తీసుకున్నాం.

- ఆర్.లింబాద్రి, దోస్త్ కన్వీనర్